


నిజామాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్ కుమారుడు జయద్ బిన్ తహర్ వివాహానికి టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, కో అప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న తదితరులున్నారు.

ఈకాలం
THE HONEST TELUGU DAILY






# కాంగ్రెస్ లోకి తాజామాజీ బిఆర్ఎస్ జెడ్పీటిసి!



## కండువా కప్పిన "బోరంచు" గండ్రత్ సుజాత



స్థానిక సంస్థల ఎన్నికల పర్వం మొదలైన నేపథ్యంలో పార్టీల్లో వలసలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ మావల మండల తాజా మాజీ జెడ్పీటిసి నల్ల వనిత రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత  సమక్షంలో వనిత పార్టీ కండువా కప్పుకున్నారు. ఆమెతోపాటు మోసిన్, దోసలి సంతోష్, కలగటు గంగన్న, సునీల్, ఎరా గంగన్న, రొడ్డ ప్రదీప్ తో పాటు దాదాపు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, గండ్రత్ సుజాత మాట్లాడుతూ.. ఇటీవల రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు వరాల జల్లు కురిపించడంతో పటు, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు.

